VISALAANDHRA VIJAYAWADA Phone No. 370

8 పేజీలు 13 నయాపైసలు రిజిస్టర్డు నెం. A 193

విశాలాంధ్ర

7 సంపుటి | విజయవాడ * మార్చి 15 1959 * ఆదివారం | సంచిక 352

పంజాబులో ఎ. కె. గోపాలన్, సోహనసింగ్ జోష్‌ల అరెస్టు

ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని నిరసించవలసిందిగా శ్రీ ఎస్. ఏ. డాంగే విజ్ఞప్తి

'ధాన్యం, బియ్యంపై అమ్మకం పన్ను రద్దు చేయబోము'

శాసనసభా చర్చ సందర్భంలో ఆర్థికమంత్రి ప్రకటన

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, మార్చి 14

అమ్మకం పన్ను వస్తుపై చర్చకు ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నేడు శాసనసభలో జవాబుచెబుతూ బియ్యం, ధాన్యంపై అమ్మకం పన్ను రద్దుచేయడానికి నిరాకరించారు.

ఆంధ్రప్రదేశ్ వంటి వ్యవసాయ రాష్ట్రంలో ధాన్యం, బియ్యంపై అమ్మకంపన్ను విధించక తప్పదని, ఈ పన్నును రద్దుచేస్తే ప్రభుత్వానికి సుమారు రెండుకోట్ల రూపాయల ఆదాయం పడిపోతుందని ఆయన తెలియజేశారు.

ధాన్యం, బియ్యంపైన ఇప్పుడు విధించిన పన్ను ఏ మంతి ఎక్కువగా లేదని ఆయన అన్నారు.

[illegible]

కాశీనాథరావు వైద్య మృతికి సంతాపం

హైదరాబాద్, మార్చి 14

పూర్వపు హైదరాబాద్ శాసనసభా స్పీకరుగా వున్న శ్రీ కాశీనాథరావు వైద్య కొంతకాలం అనారోగ్యంగా వుండి నిన్నరాత్రి మరణించారు. వీరి మృతికి సంతాపం వెలిబుచ్చుతూ ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసనసభలో ప్రతిపాదించిన తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. సభ్యులందరు ఒక నిముషం సేపు లేచి నిలబడ్డారు.

ముఖ్యమంత్రితోబాటు డాక్టర్ చెన్నారెడ్డి, శ్రీ కె. ఎల్. నరసింహారావు, శ్రీ ఏ. నర్సింగరావు, శ్రీ ఏ. వి. నాగేశ్వరరావు, ఇంకా అనేకులు శ్రీ వైద్యగుణగణాలను ప్రస్తుతించుతూ మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో ఆయనపాత్రను ఉగ్గడించారు.

శ్రీ వైద్యపట్ల గౌరవ సూచకంగా శాసనసభను ఒక గంట వాయిదా వేశారు. (వి. వి.)

అమెరికా విదేశ సహాయం

వాషింగ్టన్, మార్చి 13

అమెరికా అధ్యక్షుడు ఐసన్‌హోవర్ 1959-60 సంవత్సరానికి 392 కోట్ల 93 లక్షల 75 వేల డాలర్ల మేరకు విదేశసహాయక పథకాన్ని నేడు అమెరికా పార్లమెంటు ముందుంచారు. ఇందులో కమ్యూనిస్టేతర దేశాల సైనిక ఋద్ధుల నిమిత్తం 161 కోట్ల 50 లక్షల డాలర్లను కేటాయించారు. మిగతా మొత్తాన్ని అభివృద్ధి నిధిక్రింద, ఆయా దేశాల ఆర్థికాభివృద్ధికి, సాంకేతిక సహాయక కార్యక్రమంక్రింద కేటాయించారు.

పంజాబులో వ్యవసాయ విశ్వవిద్యాలయం

చండీఘర్, మార్చి 13

తృతీయ ప్రణాళికా కాలంలో పంజాబులో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పనున్నామని పంజాబ్ వ్యవసాయ మంత్రి శ్రీ [illegible] సింగ్ నేడు రాష్ట్ర శాసనసభ్యులకు తెలియజేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఈరకం విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పాలంటే ఎలా లేదన్నా 6 కోట్లరూపాయలు అవసరమవుతాయని ఆయన చెప్పారు.

ప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధుల సమావేశం

విజయవాడలో ఏప్రియల్ 14, 15 తేదీలలో

హైదరాబాదు, మార్చి 11

ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావుగారీ దిగువ ప్రకటన చేస్తున్నారు:

అఖిలభారత రైతుమహాసభ ఇంతకు ముందు అనుకున్న ప్రకారం ఏప్రియల్ 7 నుండి 11 వరకు గాక, ఏప్రియల్ 27 నుండి మే 3 వరకు తంజావూరు జిల్లా మయవరంలో జరుగుతుంది. ఈ మార్పును పురస్కరించి ప్రదేశ్ రైతుసంఘ ప్రతినిధుల సమావేశాన్ని ఏప్రియల్ 14, 15 తేదీలలో విజయవాడలో ఏర్పాటు చేస్తున్నాం. రైతుసంఘ సభ్యత్వాన్ని మార్చి నెలాఖరు వరకు చేర్పించి, ఆ ప్రాతిపదికపై తాలూకా సంఘాలు ప్రతినిధులనుఎన్నుకొని లిస్టులను రాష్ట్ర కేంద్రానికి పంపవలసివుంటుంది. మూడు నయాపైసలు అంటే వందకు మూడు రూపాయలు చొప్పున సభ్యత్వరుసుముగా, ప్రతినిధుల లిస్టులను ప్రదేశ్ సంఘానికి ఏప్రియల్ 10 నాటికి పంపాలని కోరుతున్నాను. ఏకారణంచేతనయినా ప్రదేశ్ సంఘానికి అలా పంపలేని జిల్లా, తాలూకా సంఘాలు ప్రతినిధుల సమావేశము నాటికి రుసుము, సభ్యత్వ వివరాలు, ప్రతినిధుల లిస్టులు తీసుకు రావాలని కోరుతున్నాను. అనేక కారణాలవల్ల ఇంతవరకు సభ్యత్వం లేనంతగా చేర్పించని తాలూకా, జిల్లా సంఘాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాను.

పోలీసు కాల్పులపై శాసనసభలో వాయిదా తీర్మానం: వాగ్వివాదం

(విశాలాంధ్ర విలేఖరి)

చండీఘర్, మార్చి 14

అఖిలభారత కిసాన్ సభ అధ్యక్షులు శ్రీ ఎ. కె. గోపాలన్‌ను నేటి ఉదయం చండీఘర్‌లో పోలీసులు అరెస్టు చేశారు. శ్రీ గోపాలన్ పంజాబ్‌లో ఒక సంవత్సరంపాటు కాలు పెట్టరాదంటూ పంజాబు ప్రభుత్వం విధించిన నిషేధపుటుత్తర్వును ఆయన ఉల్లంఘించారన్న సాకుపై అరెస్టు జరిగింది.

"శాంతి భద్రతలకు విఘాతం" కలిగించారన్న నెపంతో పంజాబ్ కమ్యూనిస్టుపార్టీ దినపత్రిక "నయాజమానా" సంపాదకుడు, కేంద్ర కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గ సభ్యులైన శ్రీ సర్దార్ సోహన్ సింగ్ జోష్‌ను నేడు పంజాబ్ ప్రభుత్వం అరెస్టు చేసింది.

రు. 25 వేలు జామీనుఇచ్చి విడుదల కావడానికి నిరాకరించగా శ్రీ సోహన్ సింగ్ జోష్‌ను అధికారులు నిర్బంధించారు.

ప్రభుత్వ ఉత్తర్వునుధిక్కరించడానికి గల కారణాలను శ్రీ గోపాలన్ ఈ క్రిందివిధంగా వివరించారు:

పంజాబ్ ప్రభుత్వం నాపై విధించిన బహిష్కరణ ఉత్తర్వును ధిక్కరించడానికే నేను నిర్ణయించుకున్నాను. ఈ ఉత్తర్వును పంజాబు ప్రభుత్వ యంత్రాంగం కార్యదర్శి జారీ చేశారు. ఈ ఉత్తర్వు చట్ట విరుద్ధమూ, రాజ్యాంగ విరుద్ధమైనది, చాల నిరంకుశమైనదీను, మన రాజ్యాంగంలోని 19 సెక్షన్ (1) (డి) ని ఈ ఉత్తర్వు ఉల్లంఘిస్తోందని శ్రీ గోపాలన్ అన్నారు.

ఈ ఉత్తర్వును అసలు జరుప వద్దని పంజాబు గవర్నరును, హోం కార్యదర్శిగారిని తాను అర్థించానని కూడా శ్రీ గోపాలన్ చెప్పారు.

అభివృద్ధిపన్నుకు వ్యతిరేకంగా ప్రజలు జరుపుతున్న పోరాటం సందర్భంలో జరుగుతున్న సంఘటనల్ని తెలుసుకోకుండా నన్ను అటకాయించడానికే ఈ ఉత్తర్వు ఉద్దేశించబడిందన్నారు. అసలు కొన్ని గ్రామాల్లోకి ప్రవేశించకుండా అధికారులు అనేక ఆటంకాలు కల్పించారనీ, "ఈ నిర్బంధాల పరాకాష్ఠయే ఈ ఉత్తర్వు" అని, దానిని ధిక్కరించడానికే నిశ్చయించుకొన్నానని శ్రీ గోపాలన్ అన్నారు.

శ్రీ డాంగే ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 13

పంజాబ్‌లో అభివృద్ధి పన్నుకు నిరసనగా శాంతియుత పోరాటం నడుపుతున్న రైతాంగంపై మార్చి 12 వ తేదీన పఠ్వారావద్ద, తరతరన్‌లో ప్రభుత్వ పోలీసులు కాల్పులు సాగించి నలుగురిని చంపినందుకు అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ తన తీవ్ర నిరసనను తెలియజేస్తోందని ఎ. ఐ. టి. యు. సి కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే నేటి ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ డాంగే ఆ ప్రకటనలో యింకా ఇలా అన్నారు:

ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని నిరసిస్తూ పంజాబులోని కార్మిక సంఘాలన్నీ ప్రదర్శనలు జరపాలని, అభివృద్ధి పన్ను విషయమై ఏర్పడ్డ తగాయిదా శాంతియుతంగా పరిష్కారం కావడానికి సంప్రదింపులు జరపవలసిందని కోరాలని ఎ. ఐ. టి. యు. సి. విజ్ఞప్తి చేస్తోంది.

"ఇంతవరకు అరెస్టు గావించబడ్డ రైతులను పంజాబ్ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలి. రైతుల ఆస్తుల్ని జప్తుచేసే కార్యక్రమానికి స్వస్తి చెప్పాలి" అని శ్రీ డాంగే ఆ ప్రకటనలో కోరారు.

శాసన సభలో వాగ్వాదం

చండీఘర్, మార్చి 13

అభివృద్ధిపన్ను విధింపుకు వ్యతిరేకంగా పంజాబ్ రాష్ట్రి

(మిగతా 8 వ పేజీలో)

ఒకటవ తరగతి పాఠ్య పుస్తకం

వచ్చే సంవత్సరంనుండి జాతీయం చేయడానికి ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాదు, మార్చి 14

ఒకటవ తరగతి పాఠ్య పుస్తకాన్ని వచ్చే సంవత్సరంనుండి జాతీయం చేయడానికి ఆంధ్రప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం 12½ లక్షల ప్రతులు అచ్చు అవుతున్నాయి.

ఈవిషయాన్ని నేటి శాసనసభలో విద్యా పద్దుపై ప్రసంగిస్తూ విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావుగారు తెలియజేశారు.

ఈ పుస్తకాలు ప్రభుత్వ ముద్రణాలయంలోనే అచ్చు అవుతున్నాయి. రెండవ తరగతి పాఠ్యపుస్తకాన్ని లోగడే జాతీయంచేసిన విషయం పాఠకులకు విదితమే. ఇప్పటి పుస్తకాలు లక్షన్నర ప్రతులు అచ్చు అవుతున్నాయి.

లండన్‌కు మైకేల్ సుస్లోవ్ రాక

లండన్, మార్చి 13

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షవర్గ సభ్యుడు శ్రీ మైకేల్ సుస్లోవ్ మార్చి [illegible] యుద్ధ వాతావరణానికి స్వస్తి చెప్పేందుకు తోడ్పడాలనే మేము గాఢంగా వాంఛిస్తున్నాం. బ్రిటిషు ప్రజలూ, [illegible]

[illegible]

ఉద్యోగులకు రాయితీ ప్రాధాన్యం

[illegible]



తీరు - తెన్నులు

"ఇంటిపేరు కస్తూరివారు: - - ఇంట్లో గబ్బిలాయిల కంపు"

మన దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ఏకోలాహలం జరుగుతున్నట్లు పార్లమెంటు సమావేశాలు వివిధ శాసనసభా సమావేశాలు మూసారి గుర్తుకు తెస్తున్నాయి. ఎన్నికలు వచ్చినప్పుడల్లా ఆనాటి ... ఎక్కువశాతం ఓట్లు ప్రజలను ఎన్నుకోవడంలో ... ఉన్నారు. కాని వారు ఎన్నుకొనిపంపిన ప్రతినిధులు మాత్రం అనేక సమస్యలు ... వరకు పరిపాలనా బాధ్యత ... ప్రెజరీ బెంచీలు సహించం అనేక సందర్భాల్లో ఖాళీ అవుతున్నాయి.

శాసనసభలో తన పరిస్థితి అస్తవ్యస్తంగావున్నా తన పక్షం నాయకుల్ని కుర్చీల్లో కూర్చోబెట్టు కోవడంలో ఎరిస్తూ ప్రభుత్వం విపలమైంది. ప్రత్యక్ష ఓటమి తిన్నది గదా. దేశంలో అన్ని సభలకంటే వున్నత మైనదీ, అయిదు వందల మంది సభ్యత్వం గలదీ లోక్‌సభ. కాని లోక్‌సభ సభ్యుల హక్కులకు సంబంధించిన ఒక బిల్లు ఆమోదించబడినప్పుడు ఆ సభలో వున్నవారు 83 మందే. 'తన్ను మాలిన ధర్మమా' అనే సామెత వున్నది. లోకానికి ధర్మాన్ని ప్రసాదించలేకపోవడం మాటటుంచి, తనకు ధర్మంలో ... సహితం లోకసభ ...

మరింత ... తోస్తోంది.

ప్రజలపై ఐకే పరోక్షపు పన్నులను మరింత పెంచి, కూలీలపై అనవసరంగా వేయడంలో వున్న వాటినే ఎందుకు ఉపసంహరించరాదు ... జపానులోనూ పరోక్షపు పన్ను ... ఎక్కువగా ప్రజలపై పడుతోందని ఆయన సంబాయించుకున్నారు. ... ఆ ప్రభుత్వాలు ... ప్రకటించలేదు. ఆలా ప్రకటించింది ... ప్రభుత్వం. ఒక వైపు కూలీలపై పన్నువేసి ... మరోవైపు ప్రజల ఆదాయాలను పెంచితే ... ఆర్థికమంత్రి ఆమెరికా ఉదాహరణ యివ్వడంలో అర్థం ఏమిటి?

... దేశాల ఉదాహరణనూ ... మొరార్జీ. సోవియట్ యూనియన్‌లో 88 శాతం పరోక్షపు పన్నుల ద్వారానే వసూలవుతోందని ఉదాహరణ యిచ్చారు. ... ఉత్పత్తి సాధనాలను స్వంతం చేసుకొని, ... దానికి వాటిని ఉపయోగించే ...

'హాకెటి కోరకు ప్రైవ వారిని శిక్షించాలి'
పాక్‌కు భారత ప్రభుత్వ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 13

ఇటీవలనే కరీంగంజ్ పోలీసుస్టేషన్ సమీపంలోవున్న భారతీయ ... ఇండ్లపై దాడిచేసి, దోచుకున్న గుండా గీములను పాకిస్తాన్ ప్రభుత్వం శిక్షించ వలసిందిగా భారత ప్రభుత్వం కోరిందని, ప్రధాని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ... ఇవ్వవలసిందని, నష్ట పరిహారం యివ్వాలనికూడా భారత ప్రభుత్వం కోరిందని శ్రీ నెహ్రూ అన్నారు. ఈ సంఘటన ఫిబ్రవరి 28 న జరిగింది.

శ్రీ ... ఆ ... పాకిస్తాన్ ... పాకిస్తాన్‌కు అమెరికా యిచ్చే సహాయ ఫలితం కాదా అని ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: అది ఊహాగానం గాని వాస్తవం కాదు.

శ్రీ గుప్త: ఒకవైపున దారుణ సంఘటనలు జరుగుతుంటే, మరోవైపున అమెరికా పత్రికలు ... ఉభయ దేశాన్ని (భారత, పాక్‌లు) నిందిస్తూ ... ప్రధాని దృష్టికి వచ్చిందా అని ప్రశ్నించారు.

శ్రీ నెహ్రూ: ఇటీవల కాలంలో ... నేను చూడలేదు అన్నారు.

అలాస్కా, గ్రీన్ లాండ్ ప్రాంతాల్లో రాడార్ కేంద్రాలు

... మార్చి 13

అలాస్కా, గ్రీన్‌లాండ్‌కు ... ఆర్కిటిక్ ప్రాంతంలో అమెరికా అనేక రాడార్ కేంద్రాల్ని నెలకొల్పుతోందని ఉత్తర అమెరికా రక్షణాధికారి ... ప్రకటనలో తెలిపింది.

పసిఫిక్‌లో, సోవియట్‌నుండి గ్రీన్‌లాండ్ ప్రాంతాల వరకు ఈ కేంద్రాలు నెలకొల్పబడనున్నట్లు ఆ శాఖవారు ప్రకటించారు.

బియ్యంపైనా, ధాన్యంపైనా అమ్మకంపన్ను తగదు

శాసనసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బస్వారెడ్డి శంకరయ్య విమర్శ

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, మార్చి 13

ధాన్యంపైన, బియ్యంపైన అమ్మకం పన్ను విధింపు చాల అన్యాయమని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బస్వారెడ్డి శంకరయ్యగారు నేడు శాసనసభలో మాట్లాడుతూ అన్నారు.

అమ్మకంపన్ను సవరణ బిల్లుపై ప్రతిపక్షం తరపున శ్రీ శంకరయ్య, తన్నాను ప్రధానం ... ఒకవైపున ప్రజలు చౌకడిపోలు తెరవాలని కోరుతూంటే, రెండో వైపున ప్రభుత్వం ఈవిధంగా బియ్యం, ధాన్యాలపై అమ్మకం పన్ను విధించడంవలన వాటిధరలు మరింత పెరిగిపోతాయని అన్నారు.

తప్పడు పన్ను విధానంలో కూడా పెద్ద భూస్వాములు, మిల్లు యజమానులు తప్పించుకుపోతున్నారని, తమ తమ ధాన్యాన్ని మిల్లులకు పంపినప్పుడు ... ధాన్యంపై కూడా అమ్మకంపన్ను ... అంటే ... ధాన్యంమంచి దిగుబడి అయ్యే తప్పుడుపై ... అమ్మకంపన్ను పడకుండా తప్పించుకుంటున్నారని అన్నారు.

కాని చిన్న ... వాళ్ళకు అమ్ముకుంటుంటే ధాన్యానికి తప్పకు ... వారికి కూడా అమ్మకంపన్ను ... అన్నారు.

తప్పడుపై అమ్మకంపన్ను విధించడం కూడా న్యాయంకాదని శ్రీ శంకరయ్య అన్నారు. ... వ్యవసాయ మంత్రి ... మాటలన్నీ ... అన్నారు.

జమీందార్లు ఆక్రమించిన బంజర్లు, అటవీ భూములు

సీలింగ్ మేరకు అదనపు వాటి సంగతి చూస్తామని రెవెన్యూమంత్రి

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, మార్చి 13

జమీందారీలను రద్దుచేసే సమయానికి కృష్ణాజిల్లాలో జమీందార్లకు, ముఖాసాదార్లకు 35 వేల ఎకరాల మైగా స్వంతభూములున్నవని రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకట్రావు గారు నేడు శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు. ఇందులో బంజర్లు, అటవీ భూములు కూడా ఉన్నవని అన్నారు.

శ్రీ పేట బాపయ్యగారడిగిన ప్రశ్నకు మంత్రి జవాబు చెబుతూ, 1935 నాటికి ... స్వంతభూముల ... లేవని అన్నారు. కొన్ని సందర్భాలలో బంజరుభూములు, అటవీ భూములుకూడా యీ స్వంత భూములలో ఉన్నట్లు చూపబడిందన్నారు.

ప్రశ్న: ప్రభుత్వానికి చెందినవిగాను ...

మధ్య ఆఫ్రికా ఘటనలు
ఘనా ఆందోళన

ఆక్రా, మార్చి 13

మధ్య ఆఫ్రికాలోని ఆఫ్రికన్ జాతీయవాదులపై బ్రిటిష్‌వారు జరుపుతున్న దుష్కర పైశాచిక చర్యలు ఆఫ్రికన్ ప్రజల్లో తీవ్రఆందోళనను రేకెత్తించుతున్నాయి.

నేడు ఘనా రాజధాని ఆక్రాలోని బ్రిటిష్ హైకమీషనర్ కార్యాలయం ముందు వేలాది ఘనావాసులు మధ్య ఆఫ్రికా జాతీయవాదుల్ని బ్రిటిష్‌వారు ఊచకోత కోస్తున్నందుకు, అరెస్టులు చేస్తున్నందుకు తమతీవ్ర నిరసనను తెలియజేస్తూ పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు.

మార్కాపురం తాలూకాలో అగ్ని ప్రమాదం

మార్కాపురం, మార్చి 10

రామన్నపేట సంబంధం పునఃపరిశీలన

చౌకడిపోల ద్వారా ఆహారమందించాలి
ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 10

చౌక డిపోలద్వారా ప్రజలకు ఆహారధాన్యాలు అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ కార్య నిర్వాహక వర్గ సమావేశంలో తీర్మానించారు.

ఆ తీర్మానంలో యిలా వుంది:

"ఆహార ధాన్యాలను సేకరించి న్యాయ మైన ధరలకు కార్మికులకు, వ్యవసాయ ... ప్రజలకు చౌకడిపోల ద్వారా అందించే బాధ్యతను తీసుకోవ లేనిది రాష్ట్ర ప్రభుత్వం ... ధరలు పెరిగిపోతున్నాయి. మాగాణి ధాన్యం బస్తా రు 25-26 అమ్ముతోంది. ... బస్తా రు 36 దాకా పెరిగింది. ...

అనంతపురంజిల్లాలో కరువు పరిస్థితి

అనంతపురంజిల్లా ఉత్తరాంధ్ర ... మరికొన్ని ప్రాంతాలలోను తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడి వేలాదిగా ప్రజలు యితర ప్రాంతాలకు వలసపోయినారు. ప్రభుత్వం యీ ... పనులు ప్రారంభించింది. కాని ఆ ... పనులులేక ... ప్రజలు కటిక పస్తులతో కాలం గడుపుతున్నారు.

అందువలన ప్రభుత్వం వెంటనే ఆ ప్రాంతాన్ని కరువుప్రాంతంగా ప్రకటించి క్షామనివారణ నిధిని ఆ ప్రాంత ప్రజలకు వినియోగించాలని, కరువు పనులు ... ప్రజలను ఆదుకోవాలని యీ సమావేశం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోంది.

కేరళలో పారిశ్రామిక తగాయిదాలు

తిరువనంతపురం, మార్చి 14

కేరళ రాష్ట్రంలో 1958-59 సంవత్సరంలో 236 కార్మిక వివాదాలు పారిశ్రామిక ట్రిబ్యునల్స్ ద్వారా పరిష్కారమైనాయని, మరో 258 ... వివాదాలలో ... కార్మిక మంత్రి శ్రీ ... ప్రశ్నకు సమాధానం ...

నిక్కచ్చిగా వసూలుచేస్తే రు 10 కోట్ల అదనపు రాబడి

అమ్మకం పన్నుద్వారా వస్తుందని శాసనసభలో ఆర్థికమంత్రి వెల్లడి

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, మార్చి 13

అమ్మకం పన్నును ... నిక్కచ్చిగాను, క్రమబద్ధంగాను వసూలుచేస్తే మరో రు 10 కోట్లు అదనంగా రాగలవని ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నేడు శాసన సభలో తెలియజేశారు.

రాష్ట్రంలో ప్రభుత్వ జీపుకార్లు

హైదరాబాద్, మార్చి 13

రాష్ట్రంలోని ... 838 జీపుకార్లు ... మొత్తం వ్యయం రు. 95 లక్షల 77 వేలని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి నేడు శాసనసభ ... తెలిపారు.

శ్రీ పి. వెంకటరామయ్య ... ప్రశ్నకు సమాధానం ఇస్తూ 1956-57లో 11 లక్షలు, 57-58లో 16 లక్షలు ... మంత్రి తెలియజేశారు. ... ముఖ్యమంత్రి ... ప్రభుత్వ పనులకు మాత్రమే ఉపయోగించబడ్డాయని అన్నారు.

... బాడుగ కూటమి ... ముఖ్యమంత్రి అన్నారు.

... ఈ జీపులను వాడుకోడానికి శాసన సభ్యులకు అవకాశం యిస్తారా? అని అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం యివ్వలేదు.

(పి. టి.)

కమ్యూనిస్టులపై నాజర్ నిరాధారోపణలు

డమాస్కస్, మార్చి 1.

సంయుక్త అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ నేడు ఒక ప్రసంగంలో కమ్యూనిస్టులపై నిరాధారమైన ఆరోపణలు చేశారు. కమ్యూనిస్టులంతా దేశాలకు ద్రోహులనీ, "విదేశీ ఏజంట్లు" అని ఆరోపించారు.

... తమ కేంద్రస్థానంగా ... కమ్యూనిస్టులు ప్రయత్నించారని, ... అరబ్ దేశాలపై దాడి ప్రారంభించ వచ్చునని ఆశిస్తున్నారని నాజర్ అన్నారు.

ఈజిప్టు కమ్యూనిస్టుపార్టీ ఇటీ కమ్యూనిస్టుపార్టీ ... అదేశాలను ... కూడా ఆయన మరో ఆరోపణ చేశారు.

ఇరాక్ ప్రధాని కాసిమ్‌తో సమావేశం జరపడానికి నాజర్ ప్రయత్నించారని, కాని కాసిమ్ ఆ సమావేశాన్ని దాటవేస్తూ వచ్చాడని నాజర్ అన్నారు.

... స్వతంత్రం పొందిన ... కొంతకాలం రాష్ట్రంలో ... నిబంధన చేసే విషయం ఆలోచిస్తున్నానని కేరళ ముఖ్యమంత్రి శాసనసభలో అన్నారు.

వ్యవసాయ పద్దుపై ఆంధ్రశాసనసభ చర్చ

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మందపాటి నాగిరెడ్డి విమర్శ

(విశాలాంధ్ర విలేఖరి)

హైదరాబాద్, మార్చి 18

ద్వితీయ ప్రణాళికలో వ్యవసాయానికి కేటాయించిన మొత్తాలను వినియోగించడంలో ప్రభుత్వం విఫలమైనందుకు కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ మందపాటి నాగిరెడ్డిగారు నేడు శాసనసభలో విమర్శించారు.

వ్యవసాయం, ఆహారం, అడవులు పద్దుపై చర్చలో మాట్లాడుతూ శ్రీ నాగిరెడ్డిగారు యీవిధంగా అన్నారు: ...

ఆదాయాల్లో నూటికి 25 వంతు ... ప్రాంతంలో ...

ఉత్తర అట్లాంటిక్ కూటమి

లక్ష్యాలు: వైరుధ్యాలు

ఒక దశాబ్దం క్రిందట అమెరికా ప్రోద్బలంతో ఉత్తర అట్లాంటిక్ కూటమి ఏర్పడినది. అది ప్రకటించిన లక్ష్యాలు శాంతి, దురాక్రమణ నుంచి రక్షణ. ఆచరణలో ఆ లక్ష్యాలకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. శాంతి స్థాపనకు బదులు యుద్ధ ప్రయత్నాలు, ప్రచ్ఛన్న యుద్ధ ప్రణాళికలు పరిమాణాధికంగా అధికమయినాయి.

తూర్పు యూరపులోని సోషలిస్టు దేశాల విముక్తికోసం, యూరపు ఆర్థిక రంగములో ఆధిక్యమైన స్థానం సంపాదించటానికి అమెరికా ఈ కూటమిని నిర్మించినది. తమ జాతీయ స్వయం సహాయాధికారాలకు పరిమితులు విధించబడుతున్నప్పటికీ యూరపు రాజ్యాలు, ఈ కూటమిలో చేరటానికి కొన్ని ప్రత్యేక కారణాలున్నాయి. ఒకటి: మార్షలు ప్రణాళిక ననుసరించి ఆర్థిక సహాయం లభించటం. రెండు: బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, మొదలైన యూరపు రాజ్యాలకు ఆసియా, ఆఫ్రికా ఖండములలో వలసలున్నాయి. ఆ వలసల రక్షణకు ఈ కూటమి నిర్మాణం అవసరమని భావించినాయి. ...

ప్రచ్ఛన్నయుద్ధం కొనసాగించటానికి తోడ్పడుతోంది ఈ కూటమి. వార్సా, అట్లాంటిక్ కూటములమధ్య నిరాక్రమణ సంధి, యూరపు మధ్యభాగంలో అణు ఆయుధాలులేని తటస్థమండలం ఏర్పరచటం, కూటములను రద్దుచేసి యూరపు శాంతి సంధి కుదుర్చుకొనటం — ఇట్టి ప్రతిపాదనలు ... ఈ కూటమికి. సైనిక ... రాకెట్టు స్థావరాలు ఎక్కడ కావాలని ... ఈ దేశాలకు శాంతి ప్రతిపాదనలంటేనే భయం ... బెర్లిను సమస్య తమకు అనుకూలముగా పరిష్కరింపబడకపోతే యుద్ధానికి దిగుతాం ...

"తాఖీదు"

...స్తున్నాయి. బెర్లిను, జర్మనీతో శాంతి సంధి సమస్యలు, రష్యా, ఫ్రాన్సు, అమెరికా, బ్రిటను పరిష్కరించుకోవాలి. కాని తరువాత ఏర్పడిన అట్లాంటిక్ కూటమి ఈ వ్యవహారాల్లో జోక్యం కలుగజేసికొనుట ఆ కూటమి యుద్ధోన్మాద స్వభావాన్ని వ్యక్తంచేస్తోంది.


పశ్చిమ జర్మనీలో జాతీయ దురహంకారపూరిత సైనికతత్వం తలెత్తటానికి మార్గం సుగమం చేసింది అట్లాంటిక్ కూటమి. జర్మనీలో ఫాసిజానికి నిలవ నీడలేకుండా చేయాలని పోట్స్‌డాంలో మిత్రమండలి రాజ్యాలు (బ్రిటన్, అమెరికా, ...

రాజకీయ వైరుధ్యాలు

...

ఆర్థిక వైరుధ్యాలు

...



ప్రపంచ ప్రఖ్యాత సినీ నిర్మాత, దర్శకుడు, కీ॥ శే॥ అయిన సిసిల్. బి. మిల్లీస్ నిర్మించిన గొప్పచిత్రం 'ది టెన్ కమాండ్‌మెంట్సు' లోని ఒక దృశ్యం.

...యుద్ధ కూటమి విచ్ఛిన్నమయితేనే ప్రపంచానికి మోక్షం.

విశాలాంధ్ర

కథావేదిక:

ఆశయంకోసం

—శ్రీ వి. శంకరయ్య

సాయంకాలం 8 గంటలయింది. విద్యార్థులు, విద్యార్థినులు కాలేజి ఆవరణములోనికివస్తున్నారు. ఎప్పుడూ చిరునవ్వులు చిందులు త్రొక్కుతుండే ముఖారవిందాలపై గాఢమైన విచార రేఖలు గోచరిస్తున్నాయి. మామూలుగా కాలేజీలో జరిగే ఏ బహిరంగ సభకు కూడా, యీ కోలాహలంత సంతమంది వచ్చేవారు కారు. ఇసుక వేసినా రాలనంత సమూహం. చిన్న గుండుసూది పడినా వినవచ్చే నిశ్శబ్దం.

అధ్యాపకులు వేదికపై ఒకప్రక్క కూర్చొన్నారు. ప్రిన్సిపాల్ మైక్ దగ్గర నిలబడివున్నాడు.

అందరి మధ్యలో, అందమైన ఒక అమ్మాయి నయనాలనుంచి అశ్రుధారలు, ఎడతెగని ప్రవాహంలా ప్రవహిస్తున్నాయి.

...చిన్న పెంచి, పెద్దచేసి, విద్యాబుద్ధులు చెప్పించే బాధ్యత నీది. నన్ను ... కొడుకును నాగేంద్ర భాస్కర్‌ని తన చేతిలో వుంచుతూ గద్గదికంగా అన్నారు. దగ్గరగా, ఆయాసంతో నాలుగువైపులా చూస్తూ అన్నారు—

"అమ్మాయి ఏది?"

నిద్రపోతున్న గాజుబొమ్మని తాను తీసుకొచ్చింది.

... "నీకు నేను వివరంగా చెప్పాల్సిందేమీ లేదు. దీని ... పనిపోయారుకదా! దీన్ని కూడా పెంచి పెద్దచేసి అబ్బాయి కిచ్చి పెళ్లి చెయ్యి. ..."

"ఈనాడు యిచ్చట మనం ఎందుకు సమావేశమయినామో మీకు తెలుసు. మీ విద్యార్థి సోదరుడు; మా విద్యార్థి అయిన భాస్కరరావును, స్మరించడానికి సమావేశమయ్యాము. నేను ఎక్కువగా మాట్లాడేందుకు మాటలు రావటంలేదు. ..."



నవశక్తి ప్రొడక్షన్స్ వారి ప్రథమ కానుక "మాయింటి మహాలక్ష్మి" చిత్రంలో నూతన నటుడు హరనాథ్

...

చిత్తూరు జిల్లాలో చేనేతవారి దుర్భర పరిస్థితులు

ప్రభుత్వం ఆదుకోకపోతే ఆకలి చావులు తథ్యం

...జిల్లాలో సుమారు లక్షా ... చేనేత వృత్తిలో ... వున్నారు. ... తాలూకాలలో వున్నారు.

ఈ కలకరి ఆధారంలోనే చేనేత కుటుంబీకులు ... అనుభవిస్తున్నారు.

...100 సాలెల కుటుంబాలు 11 మగ్గాలు ... రు.30 మించదు. ...100 చేనేతవారు పనులు చేసు...

అర్థిక పరిస్థితి

...

రూ. 5,00,000 లు వుంటుంది. మార్కెట్టు చాలా మందంగా వున్న దినాలలో సరకు లక్షకుపైగా నిలచి నష్టాలు పాత్రిక నిరుద్యోగం సంఘ విస్తా వుంటుంది. అటువంటి పరిస్థితులు అమూగా జరుగుతుంటవి.

కాళహస్తిలో నామం ... సొసైటీవుంది. 300 మందికిపైగా సభ్యు...

శ్రీ పి. దాసప్ప

...లున్నారు. సహకార పద్ధతులపై పని చేయాలనే కుతూహలం వారిలో వున్నా 50 మగ్గాలకంటే జాస్తిగా వారు పనికల్పించలేనిస్థితిలో వున్నారు. కారణం ప్రభుత్వ సహకారం లభించ...

సహకార సంఘాలు చేనేత

...కొనుగోలుమీద యీ రిబేటు యివ్వ బడుతున్నది. ... 1003 90 మందికి యీ రిబేటు అందుబాటులోలేదు. 1957 డిశంబరు అంత్యానికి రూ 609 కోట్లు భారత దేశంలో రిబేటు శాంక్షన్ అయినట్లు తెలుస్తున్నది. ... 12 న దూస్పైసా లు ... 60,000 ... (1958 ...) యీ రిబేటు 6 ...

...విధమైన పద్ధతిలో ... 1955 లో 12 సొసైటీలు స్థాపించబడినవి. వీరుకోరిన రూ 64000 ల రిబేటు అప్పుల ...యబడింది.

ఈ రిబేటును కష్టపడే చేనేత వారికి ...గా అందచేస్తే ఈ సహాయ స్కీము సార్థకమవుతుంది. నేత మిల్లుల నూలు ...చేనేతవారికి కూడా నిట్టాలి. ... నూలుమీద రిబేటు యివ్వటమే. ... ద్వారా పూర్తిచేయవచ్చునని నా అభిప్రాయం.

సహకారం-ప్రభుత్వవిధానం

సహకార సంఘాలలోనికి చేనేత వారిని కలిపిగా తీసుకరావాలని ...

...కొనేందుకు వీలులేదు. ... 50 ... సొసైటీకి రు 2000/- దాకా నష్టం కలుగుతున్నది. ఈ తేడాను గురించి ... సమావేశంలో ... అధికారుల దృష్టికి తెచ్చినా ... జనం నాస్తి. ... సంతగా దొరుకుతుందా అంటే అదీ లేదు.

చేనేత - ప్లానింగు

రెండవ పంచవర్షప్రణాళిక పూర్తి కాలంలో సగం చేనేతవారని సహకార రంగంలోపలకు తీసుకరావాలని ప్రణాళికలో ... 1500 ...

...చేనేతవారికి పూర్తి సహాయము చేయ వలయును. అన్నిటికంటె ముందు తక్షణావసరంగా చేనేతవారు జాస్తిగా వున్న కేంద్రాలలో చౌకడిపోలు పెట్టి తక్కువ ధరలకు జీవితావసర వస్తువులు సప్లయిచేసి జిల్లాలో వున్న చేనేత వారిని ఆదుకోమని ఆంధ్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రిబేటు - చేనేత

చేనేతవారి నేటి దుస్థితి

ఆశయం కోసం

[ఏవ ...త రు నాయి]

...ల ప్రయత్ని స్తున్నాయి.

... 5 పత్రికావార్తలు చదువు ... తన మనస్సులో, ... ముద్దుల వార్తలను ...

...అందరూ పవిత్రంగా అంగీకరించితే, ప్రతినిధిగా ... నేను అంగీకరిస్తున్నాను."

... ముఖంలో ...

భాస్కర్ మరల మాట్లాడాడు -

...తనకు గోచరిస్తున్నారు.

"నేను ఎక్కువ మాట్లాడదలచుకోలేదు. ప్రతిరోజు పత్రికల్లో ప్రచురిత మవుతున్న హృదయవిదారకమైన వార్తలు మీరు చదువుతున్నారు. ఈరోజు పత్రికలోని అహ్వానాన్ని కూడా చదివారు. మన తక్షణకర్తవ్యం ఒకవిద్యార్థిప్రతినిధిని ఎన్నుకోవడమే.

"సాయంత్రం నాలుగు గంటల నుంచి జ్వరం, తలనొప్పిగావుందిబాబా. నీ చేత్తో మందు రాసిస్తే యిస్తేమాయ మవుతుంది.

"అలాగే యీ మందు త్రాగు" సీసాలోమందు ... యివ్వబోయాడు.

"లేవలేనుబాబా"

భాస్కర్ రాజ్యాన్ని తన హృదయంపై వుంచుకొని మెల్లగా మందు త్రాగించాడు. "బాబా ఒక విషయం అడుగుతాను జవాబిస్తావా ?"

భాస్కర్ చలించాడు. తన నిశ్చయాన్ని నీవు అంగీకరించలని ఎప్పుడో గ్రహించాడు.

"అడుగు" అన్నాడు.

"మమ్మల్ని వదలి వెళ్ళొద్దుబాబా!"

భాస్కర్ ముఖం వెలవెలపోయింది. ఆలోచిస్తున్నాడు, రాజ్యాని ...

...అయినుకొనుంది. భాస్కర్ రాజ్యం ...పోతున్నాడు.

భాస్కర్ చలించి పోతున్నాడు.

నిర్మాణ కార్యక్రమంలో చైనా సైనికుల పాత్ర

చైనాప్రజా విముక్తి సైన్యానికి చెందిన భూ, నావికా, వైమానిక శాఖల సైనికులు గతసంవత్సరం నిర్మాణ ...

...వెళ్ళిపోయాయి. వేసవి పంట తర్వాత అదే ప్రాంతంలోని సైనికదళాలు పొలాలకు నీరు పెట్టడం, బావులను తోడటం, నీటి కాలువలను ...

...1957 లో ... 100,000 ... 580 ... 1,068 ... 4,20,000 ... 8,200 ... 15,000 ...

నాటకరంగస్థలంలో నవశకం ఏర్పరచిన ప్రజానాట్యమండలి

ప్రజలను జాగృత మొనర్చి దేశభక్తి రగుల్కొల్పిన నాటక సంస్థ

క్షీణదశలో నాటకాల పరిస్థితితో శిథిలమైపోతున్న ఆంధ్ర నాటక రంగ చరిత్రలో 1943 వ సంవత్సరంలో ఒక నూతన చైతన్యం కలిగింది. ప్రపంచ మంతా ఫాసిస్టుల ప్రళయ తాండవంతో మారుమ్రోగిపోతోంది. అటు యూరప్‌లో హిట్లరు చిన్న రాజ్యాలన్నిటినీ కబళించుతున్నాడు. ఇటు ఇటలీ నియంత ముస్సోలిని ఆఫ్రికా వంతా ప్రమింగ చూచాడు. తూర్పు ప్రాంతాలలో జపాను దురాక్రమణ స్థానలు వేయబడ్డాయి. ఒకప్రక్క ఫాసిస్టులూ రెండవప్రక్క ప్రజాస్వామిక శక్తులమధ్య తీవ్రమైన సంఘర్షణ చెలరేగింది. నిర్మాణానికి – అధర్మానికి, శాంతికి – అశాంతికి సంఘర్షణ దినాలవి. ఆ కాలంలో ప్రజా సామాన్యమంతా అల్లకల్లోలమైపోతోంది. మానవ సంఘం యొక్క యుగయుగాల విజ్ఞానం, సంస్కృతి పశుబలానికి బలైపోతూ వుంది. ఈ రోజు నున్న పట్టణాలు రేపటికి భస్మపటలమై పోతున్నాయి. దేశంలో ప్రజలు, స్త్రీలు, పిల్లలు ఫాసిస్టుల పశుబలానికి వారి నైతిక హింసలకు బలైపోతున్నారు. దేశాలన్నీ శవాలగుట్టలతో నిండిపోయాయి. పాడిపంటలు శూన్యమైనాయి. ఒక్కమాటలో చెప్పాలంటే ...

... ఏ స్థాయిలో ఉన్నాయో ... నుండే నిలిచిపోవాలన్నా' అని వారు కూడ దేశభక్తిగీతాలను ఆలపించారు. ఘటములంతా పాడిపంటలు పట్టుగుండాలన్నారు. హిందూ ముస్లిం అన్ని మతముల వారు అన్ని జాతులవారు ఐక్యముగా వుండాలని అల్లాకె నాము ద్వారా ఆశీర్వదించారు.

ఒక పల్లెలో పాలేస్త్రీలు పాడుతున్నారా! పంటచేల గొందలలో తుమ్మెదల్లా మొరుస్తూ తుమ్మెద పాటలు పాడారు.

పాడవే పాడవే తుమ్మెదా మంచి
పాటలెన్నో పాడు తుమ్మెదా
జర్మనీ జపాను తుమ్మెదా గొప్ప
జనహింతకులువారు తుమ్మెదా
స్త్రీల హింసించారె తుమ్మెదా పంట
చేలు కొల్లగొట్టారె తుమ్మెదా

అని కోకిల కంఠాలతో పొలాలన్నిటా మారుమ్రోగించారు. ఆ పొలాల ప్రక్కనుంచి ప్రవహించే కాలువల్లో నడిచే పడవలనుండి పడవ సరంగుల పాటలు వినిపించాయి.

పడవెళ్ళి పోవుచున్నదీ
ఐక్యతా పడవెళ్ళి పోవుచున్నదీ
అన్ని జాతులవారి కందుతుంది పడవ
స్వయం నిర్ణయ సూత్రం
చాటుతుందీ పడవ ॥పడవెళ్ళి॥

ప్రజలను చైతన్య పరచి ... ఆంధ్ర ప్రజా నాట్య మండలి. అది నిజంగా ప్రజా నాట్య మండలి. దాని కళాకారులు అతి సాధారణ ప్రజాసామాన్య వ్యక్తులు. ఆ ప్రదర్శనలిచ్చిన కళాకారులందరూ అతి సామాన్య కుటుంబాల నుంచి వచ్చిన మైనుకూలీ వ్యక్తులు.

ఇలా ప్రజానాట్యమండలి ప్రవేశపెట్టిన నూతన ప్రయోగాలు ఆ ప్రక్రియ శాఖలు ఆంధ్రదేశమంతటా ఆంధ్ర నాటకరంగంలో కూడా మొలకెత్తాయి. కళారూపాల స్థాయినుంచి నాటక ప్రదర్శనాల స్థాయికి చేరుకున్నాయి. జమీందారీ వ్యతిరేక యుగాన్ని సృష్టించే 'ముందడుగు' నాటకం బయటికి వచ్చింది. ఇంకా ముందు సుప్రసిద్ధమైన నాటకదళాలు రెండు మూడు తయారయ్యాయి. ప్రజా నాట్యమండలి ప్రదర్శనమంటే ప్రజలు తండోపతండాలుగా ఎగబడేవారు. అనేక ముఖ్యపట్టణాలలో ఒకే రాత్రి రెండు ప్రదర్శనాలియ వలసి వచ్చింది. నాటకం ప్రారంభించి ఆసాంతం అయ్యేవరకూ ఒక్కపురుగు కూడా కదిలేవారు కాదు.

ఇంతెందుకు ముగ్గురు వ్యక్తులు బుర్రకథ ద్వారా మూడుసంవత్సరాల కాలం 5 వేల నుండి 20 వేల ప్రజలను ఆనందింపజేసే వారంటే ప్రజానాట్యమండలి కళారూపాలపట్ల ప్రజలకున్న ఆదరణ ఎటువంటిదో మనకు బోధపడుతుంది.

నాటకాల్ని ప్రదర్శించాయి. ఇది నిజంగా వర్ణనకు అందని ... అపూర్వమైన ... మాభూమి ప్రదర్శనం చేసింది.

ఆంధ్ర ప్రజా నాట్యమండలి కీర్తిప్రతిష్టలు రాష్ట్రాన్ని దాటి పరాయి సీమలకు ప్రయాణించింది. ...

శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి

...

స్వీకారం

మార్పు (నాటకం)
రచయిత: శ్రీ ... కొండ రామదాసు
వెల: రు. 1-50
ప్రచురణ: ... విజయవాడ 2.

*

... (కావ్యం)
రచయిత: శ్రీ ... కృష్ణమూర్తి
వెల: రు 1-50
ప్రచురణ: వాణీప్రెస్, నర్సారావుపేట

*

మహాప్రపంచం
రచయిత: శ్రీ ... జంగయ్య
వెల: రు 1-50
ప్రచురణ: ... అండ్ సన్స్, హైదరాబాదు.

*

బుద్ధమానసము (కావ్యం)
రచయిత: శ్రీ పిశ్వా వేంకటరత్నం కవి
వెల: రూపాయి

•

ఆగస్టు విప్లవములో ఆనందరాయలు
రచయిత: శ్రీ పిశ్వా వేంకటరత్న కవి
వెల: రూపాయి

పై రెండు పుస్తకాలకు: రచయిత పేరిట కొత్తపేట, విజయవాడ 1 అని వ్రాయాలి.



... వారి '...' చిత్రంలో ప్రముఖ పాత్రధారులు రేలంగి, రమణారెడ్డి.

సహకార శాఖలో పొదుపు ఆవశ్యకత

ప్రభుత్వ నిర్వహణకు పొదుపు పూర్వమానికిగల సంబంధము అతి సన్నిహితము. ముఖ్యంగా సహకారశాఖ వారే పొదుపు వ్యవస్థ నిర్వహణకు అనేక రకములయిన సహకార సంఘము లను స్థాపించుచున్నారు. ఇట్టి సంఘముల ద్వారా సేకరించిన పొదుపు మొత్తము అతి స్వల్పము. ఎందువల్లనంటే సహకారశాఖలో పొదుపు వుంటే వారు స్థాపించు సహకార సంఘములలో వుండగలదు. ...

ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులు ఎక్కువయే కారణం. ముగ్గురు లోయర్ డివిజన్ గుమాస్తాలు చేయుపని సుమారు 8 రు జీతబడిన సబ్‌రిజిస్ట్రారు వారి ప్రక్క సంతకములో వుంటేనే కాని జిల్లా రిజిస్ట్రారువారి చేత్రాలు జరుగవు. ఇతర ఆఫీసులయిన జిల్లా పోలీసు ఆఫీసు, కలెక్టరేటు, పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు ఆఫీసులలో లాగున ఒక మేనేజరు, అప్పర్ డివిజన్ గుమస్తాలు, వుంటే సహకార శాఖలో యింత పని మాంద్యము వుండదు అనేది స్పష్టము. ...

శ్రీ చింతపల్లి జగన్నాథరావు

కమ్యూనిస్టు పార్టీకి పెండ్లి కానుక

...



వెంకటాపురంలో జరిగిన అఖిల భారత పశు ప్రదర్శనలో ప్రథమ బహుమానం పొందిన శ్రీ కొల్లి వెంకటేశ్వరరావుగారి (మాదిగొండ — కృష్ణాజిల్లా) ఒంగోలు జాతి ఎద్దులు.

తెలుగులో "జలదీప్"

...



సి. సి. ఎఫ్. డి. బిల్లీస్ చిత్రం 'డైమండ్ మెంటు'లో ... డి కార్లో



చిన్నారి లోకం

3. వినపడని ధ్వనులు : వాటి ఉపయోగాలు

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు

కనబడని కాంతి కిరణాల లాగే వినబడని ధ్వనులుకూడా ఉన్నాయి. వాటిని "శ్రవణాతీత ధ్వనులు" అంటాం. మన చెవులు వినలేకపోయినప్పటికీ అవికూడా నిజానికి ధ్వనులే మనం వినలేని ధ్వనులను కుక్కలు వినగలవు. హాలీవుడ్ వాళ్ళు కుక్కలచేత నటింప చేసేటప్పుడు వాటిని "డైరెక్టు" చెయ్యటానికి "శ్రవణాతీత ధ్వనులు" చేసే ఈలలను వాడతారట.

మన చెవులు వినగల ధ్వనుల కంపనాల వేగానికి పరిమితి నిర్ణయించగలమేగాని శ్రవణాతీత ధ్వనులకు పరిమితి ఏమిటి? ఈ విషయమై గత శతాబ్దంలో ఒక రష్యన్ శాస్త్రవేత్త పరిశోధనలుచేసి, సెకండుకు 50 లక్షల కంపనాలతో కూడిన ధ్వనిని గాలి ప్రసారం చెయ్యక అణచివేస్తుందని కనిపెట్టాడు. గాలి ప్రసారం చెయ్యని శబ్ద తరంగాలను లోహాలు ప్రసారం చెయ్యవచ్చును కాని లోహాలలో ఉండే అణువుల కంపనాలకు సమీపంగా వచ్చే ధ్వనులను లోహంకూడా ప్రసారం చెయ్యదు. (పదార్థాలలో ఉండే ఉష్ణశక్తికి అణువులు కదులుతాయని మనం అదివరకే తెలుసుకుని ఉన్నాం)

శ్రవణాతీత ధ్వనులవల్ల ఉపయోగ మేమిటి? ఈ విషయం గురించి ఇటీవలి కాలంలో చెప్పుకోదగిన పరిశోధనలు జరిగాయి. మొదటి ప్రపంచ యుద్ధంలో ఫ్రెంచి నౌకాశాఖవారు సముద్రంలో అదృశ్యంగా ఉండే సబ్మెరీనులను తెలుసుకొనటానికి వినపడని శబ్దతరంగాలను పంపి "ప్రతిధ్వనులు" తెప్పించి అవి ఎంత దూరాన ఉన్నాయో కూడా తెలుసుకోగలిగారు. ఇందుకూ మామూలు శబ్ద తరంగాలు (వినపడేవి) పనికిరావు.

సముద్రం అడుగున ఉండే భూమిలోని మిట్టపల్లాలనూ, కొండలనూ, లోయలనూ అంచనా కట్టటానికీ, నీటి అడుగున మునిగిన నౌకలు మొదలైనవాటిని గుర్తించటానికి వినబడని శబ్దతరంగాల ప్రతిధ్వనులను ఉపయోగించవచ్చు.

నీటిలో సామాన్యంగా ఉండే ఏకకణ జీవులూ, సూక్ష్మక్రిములూ వినపడని శబ్దతరంగాలకు గురి అయితే నాశనమై పోతాయని ఇద్దరు సోవియట్ శాస్త్రవేత్తలు కనిపెట్టారు. వ్యాధులను కలిగించే విషక్రిములనుకూడా ఈ తరంగాలు నాశనం చేశాయి. క్షయ వ్యాధిని, డిఫ్తీరియా వ్యాధినీ కలిగించే క్రిములు ఇలా నాశనం కావటం నిరూపించబడింది. ఈ కారణంచేత వినబడని ధ్వని తరంగాల సహాయంతో నీటినీ, పాలనూ, ఇతర ఆహార పదార్థాలనూ క్రిమిరహితం చేయవచ్చు. (క్రిమిరహితం చేయటానికి సాధారణంగా పాలనూ, నీటినీ కాచి చల్లారుస్తాం.)

సూక్ష్మ జీవులనుంచి అనేక టాక్సినులు, ఎన్‌జైములు మొదలైన జీవ పదార్థాలను తీయటానికి వినబడని ధ్వని తరంగాలను ఉపయోగిస్తున్నారు. ఈ జీవ పదార్థాలను తీసే యితర పద్ధతుల కన్న ధ్వని తరంగాలను ఉపయోగించే పద్ధతి చాలా శీఘ్రమైనది కావటం చేత ఆ పదార్థాలు మరింత శుచిగా, రసాయనిక మార్పులు పొందకుండా, లభ్యమవుతాయి.

చేపలుండే మడుగు మీద వినబడని ధ్వని తరంగాలను బలంగా ప్రయోగించినట్టయితే చేపలు పైకి తేలి వెల్లకిలాపడి, మళ్ళీ బోర్లా పడలేక గిలగిలా కొట్టుకుంటాయి. ఆ తరంగా లను మరీ బలంగా ప్రయోగిస్తే చేపలు చచ్చి పోతాయికూడా. అయితే మోతాదు తెలిసి వాడినట్టయితే ఈ తరంగాలను జీవశక్తి పెంపొందించే టందుకు కూడా ఉపయోగించవచ్చు. పూల విత్తనాలను ఈ తరంగాలకు గురి చేయగా అవి వెంటనే మొలకెత్తాయి; కాని ఇలాంటి ప్రయోగాలు చాలా జాగ్రత్తగా చెయ్యాలి. ఎందు చేతనంటే, మోతాదు మించితే ఈ తరంగాలు జీవశక్తిని నాశనం చేయగలవు.

ఇటీవల వైద్యులు వినపడని ధ్వని తరంగాలతో కొన్ని శరీర వ్యాధులకు చికిత్స చేస్తున్నారు. అయితే ఈ తరంగాలకు శరీర తత్వాలపై గల ప్రభావాలను గురించి యింకా పరిశోధనలు జరగవలసిఉన్నది. పిట్యుటరీ గ్రంథి [illegible] స్థూలమైన [illegible] కణాలు విచ్చిపోయి చిన్న కణాలుగా విభజన పొందుతున్నాయి. ఈ తరంగాల వల్ల పదార్థాలలో కలిగే రసాయనిక [illegible] రసాయనిక మార్పులు [illegible] కొన్ని వాటిని రోగ చికిత్సకు వినియోగించటం [illegible].

కొన్ని రసాయనిక [illegible] లను గురించి పరిశోధనలు జరిగాయి. పొటాసియం, అయొడియం అనే పదార్థాల సంయోగం వల్ల పొటాసియం అయొడైడ్ అనే పదార్థం ఏర్పడుతుంది. దీనిని నీటిలో కలిపితే నీరుకు ఏ రంగూ ఉండదు. [illegible] చేయూ కలిసి ఉంటుంది ఈ నీటిపైన వినపడని శబ్ద తరంగాలను ప్రయోగిస్తే పొటాసియంనుంచి అయొడిన్ రసాయనికంగా విడిపోయి నీరు పచ్చని రంగుగా మారుతుంది.

విస్కీ, బ్రాందీ మొదలైన పానీయాలు చాలాకాలం మాగితేనేగాని వాటికి మంచి రుచి రాదు. ద్రాక్షరసంకూడా అంతే. ఈ పానీయాలు ఎంత పాతవైతే వాటికి అంత గిరాకీ. అయితే వినబడని ధ్వని తరంగాల సహాయంతో వీటిని శీఘ్రంగా మాగబెట్టవచ్చును. విస్కీ, బ్రాందీల లాటి ఆల్కహాలు చేరిన పానీయాలను ఇలా మాగబెట్టుతున్నారు. ద్రాక్షరసాన్ని మాత్రం ఇలా చెయ్యటం లేదు. ఎందుకంటే ధ్వని తరంగాలతో మాగిన ద్రాక్షరసం పులుపెక్కి దాని రుచి చెడిపోతున్నదట.

కొన్ని మిశ్రలోహాలుకూడా గట్టి పడటానికి చాలా కాలం పడుతుంది. ఈపని వేగంగా సాగటానికి వినబడని ధ్వని తరంగాలుపయోగ పడుతున్నాయి. అల్యూమినియం మిశ్రలోహాలు ఈ తరంగాల సహాయంతో 80 రెట్లు వేగంగా గట్టిపడతాయట. లోహపరిశ్రమకు ఇది ఎంతో ఉపయోగం.

నూనె నీరు వాటంతట అవి కలవవు. ఒక సీసాలో కొంచెం నీరు, కొంచెం నూనె వేసి గిలకొట్టినట్టయితే ఒక విధమైన [illegible] తయారవుతుంది. ఈ [illegible]లో సూక్ష్మమైన నూనె కణాలూ, నీటికణాలూ కలిసి ఉంటాయి. ఇలా కృత్రిమంగా కలిపిన పదార్థాలు పరిశ్రమలలోనూ, వైద్యంలోనూ ఎంతో ప్రముఖ పాత్ర వహిస్తాయి. ఈ పదార్థాలను "ఇమల్షను"లంటారు. వినబడని ధ్వని తరంగాలతో అతిసులువుగా ఇమల్షనులు తయారవుతాయి. అంతే కాదు ఇలా తయారుచేసిన ఇమల్షనులు మరింత శ్రేష్ఠంగా కూడా ఉంటున్నాయి.

[illegible] ఉతకటానికి, మురికి [illegible] శుభ్రం చెయ్యటానికి ఈ ధ్వని తరంగాలను ఉపయోగిస్తున్నారు! గాలిలో చేరిన [illegible] బాగా [illegible]టానికి వినబడని ధ్వని తరంగాలు తోడ్పడుతాయి. రాను రాను వినబడని ధ్వనితరంగాలను గురించిన విజ్ఞానం ఒక ప్రత్యేక శాస్త్రంగా [illegible]పొందుతున్నది. మీలో పెద్దవాళ్ళయేసరికి ఈ తరంగాలలో మానవుల అభ్యుదయానికి అనేక వేల [illegible] తోడ్పడుతూ ఉండటం జరగవచ్చు.

నీతికథలు

శ్రీ ఎస్. ఎమ్. [illegible]

[illegible]

ఆకు - ముల్లు

రమ్మియ్యమని వచె గాలిలో
[illegible]
అరిటియాకు లాగానే
ముల్లుకూడ ఎగురజొచ్చె!

సమాదిరి ఎగిరిపోయెను
అరిటాకును గాంచిముల్లు!
మనసు ఊగు సంతసంలో
పలుకరించె నిటుల!!

"రమ్మిరమ్మి అంటూ కా
ఆడుకోనగ వేగ!
భయంగొలుపు ఈగాలిలో
[illegible]మనసు పోగ!!"

[illegible] ఆను
[illegible] — అపుడు:

"మనమధ్యన కలిసికట్టు
లేదయిలా నమ్మి!
మనసుమరచి కలిశానా
నా బ్రతుకంతా నమ్మి"

గాలిజోరులో యిద్దరం
[illegible]న్నామంటే!
చిరిగిపోను నీవాడికి
బక్కబలము నాది!!

వింటివ ఓ మిత్రమ
నీ సఖ్యత వొద్దోయీ!
ఎటులైనా — గాలిమైన
దూరముందమోయీ!!!"

"ఎల్లోరా"

ఉత్తమ విద్య

'[illegible]'

పండిత [illegible] విద్యాసాగర్ [illegible] [illegible]. అతడు నిష్కా[illegible] [illegible] వాటి సంఘటన యిలా ప్రకింది [illegible]...

ఒకనాడు విద్యాసాగరుడు కలకత్తా నుంచి ఒక గ్రామములో ఉపన్యసించ టానికి ధూమశకటములో ఎక్కాడు. అతనితో పాటు ఒక విద్యార్థి కూడా ఆబోగీలోనే ఎక్కాడు. కలకత్తాకు 25 మైళ్ళ దూరములో నున్న ఒక కుగ్రామము వద్ద ధూమశకటం ఆగింది. విద్యాసాగర్, ఆ విద్యార్థి కూడ బండి దిగారు. [illegible] ఎవరూ లేరు. ఆ విద్యార్థి తన చేతిలో నున్న చిన్న పెట్టెను క్రిందికి దింపి [illegible]

[illegible] పోతే నేనే తీసుకువస్తాను పదండి" అని విద్యాసాగరుడు ఆ పెట్టెను తీసుకొని అతని వెంబడి వెళ్ళి అతని యింటిదగ్గర యిచ్చి వెళ్ళిపోయాడు.

ఆనాటి సాయంత్రం ఆ విద్యార్థి [illegible] ఉపన్యాసం [illegible] వెళ్ళాడు. వేదిక మీద కూర్చుని ఉపన్యాసం యిస్తోతున్న ఒక వ్యక్తిని చూచి అతడు త్రుళ్ళిపడ్డాడు [illegible]. తన పెట్టెను మోసుకువచ్చిన వ్యక్తియే అతడు! సభ అయిన తర్వాత ఆ విద్యార్థి పరుగున వెళ్ళి విద్యాసాగర్ ముందు మోకరిల్లి క్షమించమని కోరాడు. "ఈనాటికి నిజం తెలుసుకున్నాను. ఎంత చదువున్నా, తన పనిని తాను చేసుకోడం తప్పుకాదని నేర్చుకొన్నాను. గర్వాంధకారంతో కూడిన నా కళ్ళను తెరిపించారు. నన్ను క్షమించండి!" అని [illegible]ముఖంతో విద్యాసాగర్ ముందు ఆ విద్యార్థి నిల్చున్నాడు. "నీలో ఆ పరివర్తన కలిగినందుకు సంతోషిస్తు[illegible]

సినిమా

"ఇల్లాలే అదృష్టమే ఇంటికి భాగ్యం"

రామచంద్రా ప్రొడక్షన్సువారి 'ఇల్లాలే అదృష్టమే ఇంటికి భాగ్యం' 14 వ తేదీ. విడుదలయింది.

"[illegible] యుద్ధం"

హిందీనుండి తెలుగులోకి డబ్ చేస్తున్న [illegible] ప్రొడక్షన్స్ వారి "శ్రీకృష్ణ పాండవ యుద్ధం" త్వరలో విడుదల కానున్నది. [illegible], సాహు[illegible], [illegible] మున్నగువారు ఇందులో నటించారు. తెలుగులో మాటలు, పాటలు శ్రీ అనిసెట్టి వ్రాస్తున్నారు.

అమెరికాలో భారతీయ చలన చిత్రోత్సవం

అమెరికాలో, నవంబరులో భారతీయ చలనచిత్రోత్సవం [illegible] ఏర్పాట్లు చేస్తున్నారు.

సంగీత నాటక అకాడమీ బహుమతులు

1957-59 లో ఫిల్మ్ నటనకు అశోక్ కుమార్ కూ, డైరెక్షన్‌కు సత్యజిత్ రాయ్‌కీ, డ్రామా డైరెక్షన్‌కు శంభుమిత్రాకు సంగీత నాటక అకాడమీ బహుమతులు నిర్ణయించింది.

ఫిలిమ్ ఫెడరేషన్‌లో సభ్యుడుగా నాగిరెడ్డి

భారత ఫిల్మ్ ఫెడరేషన్‌లో దక్షిణ భారత స్టూడియోలసంస్థ ప్రతినిధిగా బి. నాగిరెడ్డిగారిని కోఆప్ట్ చేసుకొన్నారు.



— పీరిసెట్టి అచ్యుతరావు

మోహపుల మూపున

ఆదిలాబాద్ తూర్పు జోను కమ్యూనిస్టు శాఖసభ

బెల్లంపల్లి, మార్చి 11

ఈనెల 7, 8 తేదీలలో బెల్లంపల్లి కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో ఆదిలాబాద్ జిల్లా తూర్పు జోను కమ్యూనిస్టు కమిటీ సమావేశం జరిగింది. ఈ జోనులో జరుగనున్న పంచాయితీ ఎన్నికల్ని గూర్చి చర్చించి నిర్ణయాలు తీసుకున్నారు. జోనులోని తాలూకా కేంద్రాల్లో పార్టీ కార్యాలయాలు స్థాపించాలని నిర్ణయించారు.

రంగు ఫిరాయించిన నక్క

[illegible]

నలహో

[illegible] ఉండేది. [illegible] మంచువానా కురిసింది. [illegible] చలికి [illegible]

యుద్ధానికి దారితీసిన మ్యూనిచ్

జెకోస్లొవేకియాలోనాటిఘటనలుజ్ఞప్తిచేస్తూవార్షికోత్సవం

[illegible] 1939 మార్చి 15 న [illegible] జెకోస్లొవేకియా [illegible]


[illegible] చేశాడు. "ఇదే ఆఖరి కోరిక" అని చెప్పాడు హిట్లర్..."

నిష్పంచ [illegible] రాలలోనూ, [illegible] 20,000 [illegible] [illegible] నుంచించారు.

[illegible] తూర్పువ [illegible] యింకా [illegible] కొన్ని [illegible] నిర్మించడానికి దేశం [illegible]. అప్పుడు సోవియట్ దేశానికి [illegible] పోలెండ్ వంటి వచ్చింది. 1939 సెప్టెంబరు 1 న తేదీన నాజీ సేనలు [illegible] ద్వితీయ ప్రపంచ యుద్ధజ్వాలలు రగిల్చాయి. అప్పుడు బ్రిటిష్, ఫ్రెంచి [illegible]

[illegible] ఈనాడు నాజీ [illegible] నాటో సేనలకు అధిపతిగా వున్నాడు; పోలెండ్, సోవియట్ భూభాగాలను [illegible] యించాలని ఉద్ఘాటిస్తున్న ప్రతీకారవాదులు గట్టిగా కేకలు వేస్తున్నారు. జెకోస్లొవేకియాపై ఆక్రమణ జ్ఞప్తికి తెచ్చే యీ వార్షికోత్సవాన్ని [illegible], మానవజాతిని మరొక యుద్ధంనుండి కాపాడేందుకు సమస్త శక్తిసాధనాలతో ప్రపంచ [illegible] పరిరక్షించడం అవసరమని [illegible] కాముక దేశాలన్నిటినీ గట్టిగా హెచ్చరించవలసిన్నమాట.

మేలుకొలుపు (కత్తిరింపుల చిత్రం)



— ఎ. వి. యస్. ఆర్. జోస్యులు

పాపాయి ప్రశ్నలు

పాపాయి అన్నం తింటూ తింటూ
"అన్నయ నాకే అన్నం పెట్టావ్;
పిల్చుకురావేం అక్కనుకూడా
ఇంటి ముంగిట [illegible]దని
'అమ్మా ఆకలి అన్నం పెట్టి'ని"
అమ్మను అడిగిన అదేపాటుతో
"అక్కకాదది అనాథ బాలిక
అడుక్కుతింటుందందరి వద్దా
'అమ్మా ఆకలి అన్నం పెట్టని';
అమ్మ చెప్పినది అన్నం కలుపుతు
నన్న ముద్దతో పాపకు పెడ్తూ
"అనాథ బాలిక అంటే ఏమిటి?
అడుక్కుతింటం అంటే ఏమిటి?
అక్కనాకు అది ఎందుకు కాదు?
అమ్మా అంటూ నిన్ను పిలిస్తే!!!"
అమ్మ చెప్పునా బ్రహ్మ చెప్పునా?
ఆర్థిక శాస్త్రం తిరగవేసినా!
యక్ష ప్రశ్నల సార మెరిగినా?



పాప

అటనొక్క ఊరిలో
అందాల మేడ...
ఆమేడలో పాప
మామంచి పాప
అందాల పాప
ఆనందాల పాప
అపాప నోర్విప్పి
నవ్వులొలికిస్తే
మాయింట పున్నమీ
వెన్నెలలుకురియు
పారాడు ఆపాప
కాలి అందెలరవము
మా ఉల్లములు ఝల్లు
మనిపించు స్వనము
మాపాప పలికితే
ముత్యాలు జలుకు
గొంతెత్తి పాడితే
[illegible]కాలు ఊగు
అటుప్రక్క ఇటుప్రక్క
ఎటుప్రక్క జూచినా
అందాల పాప మా
పాప కగుపించు
పాప తోడిదె మాదు
జీవనం ఎపుడు
పాప లేనిదె మాకు
క్షణము పోదెపుడు
అపాప మాపాప
చక్కనీపాప
అందాల పాప ఆ
నందాల పాప

"నగిరేశ్వర్"

చెప్పగల్తురా మహానుభావులు?
చిప్పపుచ్చుకొని నాడ నాడలా!
'[illegible]' అంటూ!
[illegible] ఏమిట్లో?
దేశపాలకుల ధర్మం ఏమిటో?

ఏ. విమల.

సోము... ముల ప్రేమను ...వని ప్రయత్నం ఏడుగురికి గాయాలు

[illegible]

27 వ తేదీన ... సమాచారము ... గాయపడినవారిని ... పూర్తి ఆసుపత్రికి పంపించారు.

కావలి

కావలి పట్టణం 11 వ మార్చి ... సమావేశమై ... సంఘాన్ని స్థాపించుకొన్నారు. ఈ సంఘానికి శ్రీ ... అధ్యక్షులు, శ్రీ ... వెంకయ్య కార్యదర్శి.

కమ్యూనిస్టు పార్టీనిధి వసూళ్లు సన్నాహాలు

గుంటూరు, మార్చి 11

గుంటూరు తాలూకాలో రు. 15 వేల పార్టీ నిధి ... రు. 50 ... ప్రత్యేకంగా ... గుంటూరులో నిన్న మధ్యాహ్నం శ్రీ ... ప్రధానకార్యదర్శి ... జరిగింది.

ప్రతి కమ్యూనిస్టు పార్టీ ... "విశాలాంధ్ర" ప్రధాన సంపాదకులయిన శ్రీ మోటూరి హనుమంతరావుగారు ... [illegible]

ఇప్పటికి 10 గ్రామాలలో రు. 2350 లు వాగ్దానాలు, రు. 2122 లు వసూలు అయినవి. ... నిర్ణయానుసారం ఈనెల 27 వ తేదీన శ్రీ బసవపున్నయ్యగారి కార్యక్రమం నాటికి 7 వేల రూపాయలు సేకరించ వలసివుంది.

తెనాలి తాలూకాలో

తెనాలి, మార్చి 8

తెనాలి తాలూకాలో ... కమ్యూనిస్టు పార్టీ నిధి 15 వేలు ... తాలూకాలో 42 గ్రామాలలో 20 వేల రూపాయలు సేకరించాలని ... [illegible]

బహిరంగసభలో పార్టీ నిధి వసూళ్లు

[illegible]

ఇంగ్లో తాలూకాలో

[illegible] ... రు. 1116 లు ... రు. 250 లు ... [illegible]

కరుగోరుమిల్లి

[illegible]

వెల్లంపల్లి

[illegible] ... 1000 ... [illegible]

వెంపటం

[illegible] ... రు. 150 లు ... [illegible]

చింతలపూడి తాలూకాలో

చింతలపూడి, మార్చి 21

[illegible]

విజయవాడలో

విజయవాడ, మార్చి 10

[illegible] ... 2 వ వార్డు రు. 51 లు, 3 వ వార్డు రు. 72 లు ... రు. 662-6-9 లు ... రు. 155 లు ... రు. 19-8-0 లు ... రు. 201-7-3 లు ... రు. 49-8-0 లు ... రు. 150-0-0 లు ... రు. 105 లు ... రు. 119 లు ... రు. 125 లు. ... రు. 193 లు ... రు. 10-4-3 లు ... రు. 89-4-0 లు ... రు. 486 లు ... రు. 115 లు ... రు. 504 లు.

మొత్తం రు. 3675-1-3 లు ... [illegible]

పార్టీ నుండి తొలగింపు

[illegible]

పవిత్రగాదెంలో హత్య

[illegible]

భూసంస్కరణల కారోత్సవం
విజయనగరం జిల్లాలో

విజయనగరం, మార్చి 7

[illegible] ... 10 గ్రామాల ... [illegible]

చేనేత వస్త్ర నిల్వలు
శ్రీ ... విజ్ఞప్తి

[illegible]



[illegible]

సభలు సమావేశాలు

[illegible]

అన్నవరంలో బహిరంగసభ

అన్నవరం, మార్చి 10

[illegible]



[illegible]

వెలంపల్లిలో అగ్నిప్రమాదం
సుమారు 19 వేలు నష్టం

[illegible], మార్చి 8

[illegible] ... 8 ... 19 ... రు. 1000/- లు ... రు. 200/- లు ... రు. 18500/- లు ... [illegible]

శ్రీ యర్రం రోశయ్య మరణం
గ్రామ కమ్యూనిస్టు శాఖ దౌర్భాగ్యం

[illegible], మార్చి 11

[illegible]

కాంగ్రెసు పేరిట గూండా చర్యలు
... కమ్యూనిస్టుశాఖ నిరసన

[illegible]

గురజాడ అప్పారావు కళా సమితి సమావేశం

[illegible], మార్చి 10

[illegible] ... 15 వ తేదీన ... [illegible] ... శ్రీ ... సూర్యనారాయణ ... [illegible]

[illegible], మార్చి 11

[illegible] ... 7 ... 1 ... 9 ... 5000 ... [illegible]

సంక్షిప్త వార్తలు

[illegible] ... 200 ... రు. 1500 ... [illegible]

చింతలపూడి నిరుద్యోగుల సంఘం

[illegible]

నెల్లూరు జిల్లా చేనేత మహాసభ
ఆహ్వానసంఘ సన్నాహాలు

[illegible] ... 15, 16 ... [illegible]

... కాంగ్రెసువారి దాడి

[illegible], మార్చి 11

[illegible] ... శ్రీనివాసరావుగారు ... [illegible]

దేశ అభివృద్ధిలో కార్మికుల భాగస్వామ్యం
శ్రీ గావ్ ఉద్బోధ

గుడివాడ, మార్చి 8

[illegible] ... 10 ... [illegible] ... భారత దేశంలో కార్మికుల పరిస్థితులు, భారత దేశం ఆర్థికాభివృద్ధి క్రమంలో కార్మికుల ... [illegible]

శ్రీ వాంగే షష్టి పూర్తి

[illegible]

బ్యాంకు ఉద్యోగుల సంఘ సమావేశం

[illegible]

పరుచూరు పొగాకు కార్మిక సమావేశం

పరుచూరు, మార్చి 10

[illegible] ... రు. 1-8-0 లు ... 600 ... [illegible]

టెండరు ప్రకటన

బందరు తాలూకా ... పంచాయితీ ... 21-3-1959 తేదీ సాయంత్రం 4 గంటల లోగా ... సాయంత్రం 5 గంటలకు టెండర్లు ... [illegible]

నెం.	పని పేరు	ఎస్టిమేటు మొత్తం	డిపాజిటు
1.	ఎలిమెంటరీ పాఠశాల ... మరమ్మతు	రూ. 1,600	రూ. 80/-
2.	... రోడ్డు నిర్మాణము	1,250	63/-
3.	... రోడ్డు నిర్మాణము	500	25/-
4.	... నిర్మాణము	2,400	120/-
5.	... రోడ్డు మరమ్మతు	3,350	168/-
6.	...	500	10/-
7.	1959-60 సంవత్సరము ...		10/-

ఎమ్. ... కృష్ణమూర్తి.

[illegible] 12-3-59.

రేడియో

సోమవారం, మార్చి 16

విజయవాడ

ఉదయం: 6-30 ...; 6-55 వాద్యసంగీతం; 6-40 ...; 7-0 తె. వా; 7-15 ... (హైదరాబాద్ నుండి రిలే;) 7-45 ...; మధ్యాహ్నం: 1-0 ...; 1-30 ... సంగీత్; 1-50 తె. వా; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 ... (హైదరాబాద్ నుండి రిలే); 7-45 ...; ... 9-30 ...; 9-45 ...; 10-30 సమాప్తి.

హైదరాబాద్-బి

ఉదయం: 6-30 సుప్రభాత్; మధ్యాహ్నం: 12-30 ...; 2-10 లలిత్ సంగీత్; 2-20 విరామసంగీతం; సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 విజయవాడనుంచి; 9-15 లలిత్ సంగీత్; 9-30 ...; 10-30 సమాప్తి.

బజారు ధరలు

విజయవాడ, మార్చి 14

(బస్తాల్లో ... 1 వరకు)

బంగారం ధరలు		
...		119 8 0
...		119 0 0
...		77 4 0
వెండి: 100 తులములు		197 0 0
తులము		2 0 6
ధాన్యం ధరలు		
...	రు.	27 8 0
...		25 8 0
...		24 8 0
...		23 12 0
...		24 0 0
బియ్యం ధరలు		
...	రు.	64 0 0
...		60 0 0
12 ...		57 0 0
...		55 8 0
...		56 0 0
అపరాల ధరలు		
... 240 ...		55 0 0
...	48/-	57 0 0
... (...)		54 0 0
పచ్చపెసలు 280		64 0 0
పచ్చపెసలు (...) 50/-		68 0 0
శనగలు ...		65 8 0
,, (పంజాబ్)		60 0 0
... 26 ...		45 0 0
...		36 4 0
...		48 0 0
పంచదార (...)		110 0 0
...		38 4 0
...		7 0 0
బెల్లం ...	5-0-0	7 0 0
మిర్చి ,,	15-0-0	20 0 0
... ,,	1-10-0	2 8 0
చింతపండు ,,	6/-8	9 0 0
... ,,		33 8 0
... 177 ...		
...		64 0 0
...		65 0 0
...		18 4 0
... 160 ...		21 8 0
... 1000 ...		250 0 0
... 100		93 0 0
డిటో ...		85 0 0
...		11 8 0
...		12 8 0
...		40 0 0
... ,,		63 0 0
కందిప ...		71 0 0
...		67 0 0
...		61 0 0
...		43 0 0

ఆంధ్ర సిమెంటు కంపెనీలో 243 మంది తొలగింపు

విజయవాడ, మార్చి 13

ఆంధ్ర సిమెంటు కంపెనీ మేనేజిమెంటువారు 243 మంది కార్మికులను పని నుండి తొలగించి వేస్తున్నట్లు నిన్న నోటీసిచ్చారు.

16 వ తేదీ సాయంకాలంలోగా ఈ రిట్రెంచిమెంటు నిలుపుదల చేయకపోతే సమ్మె చేయవలసిన పరిస్థితులు ఏర్పడతాయని ఆంధ్ర సిమెంటు ఎంప్లాయీస్ యూనియన్ కార్య నిర్వాహకవర్గం హెచ్చరించింది.

న్యాసాలాండు పరిస్థితి

మార్చి 12

పాక్-అమెరికా సైనిక సంధిపై నెహ్రూ ప్రకటన

మార్చి 13

పంజాబ్ శాసనసభ

1 వ పేజీ తరువాయి

...పోరాటం సందర్భంలో ఇటీవల వివిధ ప్రాంతాలలో జరిగిన సంఘటనలపై రాష్ట్ర శాసనసభ చర్చ జరుపవలసిందిగా కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ... ఆచార్యసింగ్ చిన్నా పట్టు బట్టారు. ఈసందర్భంలో శాసనసభలో ప్రభుత్వవర్గానికీ, ప్రతిపక్షాలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.

...నేటి సాయంత్రం శాసనసభ సమావేశం కాగానే, కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ చిన్నా నిన్న పగ్వారా సమీపంలోని ... గ్రామంలో రైతులపై జరిగిన ... దౌర్జన్యాలను గురించి ప్రస్తావించారు.

...నాయర్ ఘటనలపై శ్రీ చిన్నా ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని స్పీకర్ ...

...పరిశ్రమను ... అభివృద్ధి చేయడానికి ఆంధ్రప్రభుత్వం ఒక పథకాన్ని ఆమోదించింది.

విత్తనపు ధాన్యంకింద పొల్లు సరుకు అందించే అధికారి

గన్నవరంతాలూకా రైతుసంఘం విమర్శ

గన్నవరం, మార్చి 12

నూనె వ్యాపారంలో కేంద్రప్రభుత్వ ప్రవేశం

ఆలోచనలో వున్నదని రాజ్యసభలో గనులమంత్రి శ్రీమాలవ్యా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 13

నూనెపంటల వ్యాపారం గుత్తపెట్టుబడిదార్ల చేతుల్లో ...

శ్రీ గుప్త ప్రసంగం

...కూడా నూనెవ్యాపారాన్ని జాతీయం చేశాయి. అలాగే భారతప్రభుత్వం కూడ ఇక్కడ నూనెవ్యాపారాన్ని జాతీయం చేయవచ్చునన్నారు.

...యిచ్చారు.

శ్రీమతి మానికొండ ... గారి మరణానికి సభవారు తమ గాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తీర్మానించారు.

పరిశ్రమాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వాలుపాటుపడాలి

లోక్‌సభలో మంత్రి శ్రీ షా ప్రసంగం

న్యూఢిల్లీ, మార్చి 13

భారత ప్రభుత్వం ఒక స్టీమరుని అమ్మడంలో రు. 1,98,466 ల నష్టం

న్యూఢిల్లీ, మార్చి 13

సంస్కృత భాష అధ్యయనం

ప్రోత్సహించాలని రాజ్యసభలో ఏకాభిప్రాయం

రాజ్ హర్బాన్స్ సింగ్ అరెస్టు

కమ్యూనిస్టుపార్టీ నిధి వసూళ్లు

తూర్పు గోదావరిజిల్లాలో కార్యక్రమాలు

రాజమండ్రి, మార్చి 14

ఫ్రెంచికామెరూన్లకు స్వతంత్రం

కొత్త ఎన్నికలవు వ్యతిరేకంగా నిర్ణయం

కృత్తిక రా. 7-20

నివేశనస్థలం అమ్మబడును

...విజయవాడ-2

విడుదలైంది! చదవండి!

"ప్లాసీ యుద్ధము"

వెల: రు 2.00

రు. 50 ల బహుమతి



ఒక లక్ష రూపాయల ప్రయిజులు

టిక్కెట్టు వెల రు 2.20 లు

ఒక లక్ష రూపాయల ప్రయిజులు

టిక్కెట్టు వెల రు 1.15 లు

సుమారు లక్ష రూపాయల ప్రయిజులు

టిక్కెట్టు వెల రు 1.15 లు

ఒక లక్షరూపాయల ప్రయిజులు

టిక్కెట్టు వెల రు 1.15 లు

నాగం కామరాజు

సంపాదకవర్గం: కొటూరు హనుమంతరావు, (అధ్యక్షులు) ... రాజగోపాలరావు, ... రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్సు, విజయవాడ: